




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం 21 మే 2025


## జహీరాబాద్ నియోజకవర్గంలో సీఎం పర్యటన చరిత్రాత్మకం కావాలి

### రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ,సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



- ప్రభుత్వ శాఖల సమన్వయంతో సీఎం పర్యటన విజయవంతం చేయాలి



- సీఎం పర్యటనతో అభివృద్ధిలో జిల్లా రూపురేఖలు మారాలి.

మిగతా 8లో

## ప్రభుత్వ, అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టవద్దు : ఆర్ఐ జయప్రకాష్ నారాయణ



జన్నారం మేజర్ న్యూస్:గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని అలీనగర్ తెలంగాణ కాలనీ సర్వేనెంబర్ 27 లో అదేవిధంగా సర్వే నెంబర్ 10 కాలనీలో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున్ ఆదేశాల మేరకు ఆర్ఐ జయప్రకాష్ నారాయణ తనిఖీ చేశారు.రెండు రోజుల క్రితం ప్రజావాణి కార్యక్రమంలో గ్రామస్తులు చేసిన ఫిర్యాదుల నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగం చర్యలకు దిగింది.ఈ మేరకు కాలనీలో అక్రమంగా బేస్మెంట్ లెవెల్ వరకు చేపట్టిన నిర్మాణా పనులను తక్షణమే ఆపివేయాలని ఆదేశించారు. ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే కేసులు నమోదు చేస్తామని, చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వచన కవిత్వంలో ఉత్తమ అవార్డు అందుకున్న ఉపాధ్యాయురాలు

సంగారెడ్డి మేజర్ న్యూస్...సంగారెడ్డిలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలాగా పని చేస్తున్న కొండాపురం లక్ష్మీ వచన కవిత్వంలో ఉత్తమ అవార్డు లభించింది. అనంత సాహితీ సాంస్కృతిక వేదిక రెండవ సంవత్సర వార్షికోత్సవం సందర్భంగా కీ.శే శ్రీరాములు స్మారక వచన కవిత్వంలో "సంబురపు వాగు" వచన కవిత ఉత్తమ కవితల జాబితాలో ఎంపిక అయ్యింది. హైద్రాబాద్లోని రవీంద్రభారతిలో ఉత్తమ కవిత అవార్డు గెలుచుకున్న సందర్భంగా రూ.2116 నగదు మరియు వె-ంమొంటోను అనంత సాహిత సాంస్కృతిక వేదిక సభ్యుల చేతుల మీదుగా లక్ష్మీ అందుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ ఇలాంటి అవార్డు రావడం తనకెంతో ఆనందానిచ్చిందని హర్షం వ్యక్తం చేశారు.



## పడిపోయిన రియల్ ఎస్టేట్

### - ఏడాదిగా నిలిచిన భూముల కొనుగోలు, అమ్మకాలు





మిగతా 7లో

## ఆర్విఎం ఆస్పత్రిలో... అరుదైన చికిత్స విజయవంతం





మిగతా 6లో

# కాలుష్య కోరల్లో మల్లేపల చెరువు

## - కాలుష్య బారి నుండి ప్రజలను కాపాడాలి
## : ముదిరాజ్ సంఘం నాయకులు వంశీ



కొండాపూర్ మేజర్ న్యూస్: కొండాపూర్ మండలం లోని మల్లేపల్లి మరియు ఎదురుగూడెం గ్రామ పంచాయతీ గ్రామాలలో గత కొన్ని సంవత్సరాలనుండి పదుల సంఖ్యలో ట్రైర్ల కంపెనీలు వెలిసాయి వాటినుండి వేలువడే విషపురిత రాసాయాణాలు మరియు వాయు కాలుష్యం వేలువడుతున్నాయి ఈ విషవాయు కాలుష్యంవలన చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు పంటలు సరిగా పండటం లేదు జంతువులు ముక్యంగా చిన్నపిల్లలు వయో వృద్దులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ విషయాన్ని చాలా సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎవరు సరిగా పట్టించు కోలేరు ఇప్పటికైనా పై విషయాలు దృష్టిలో పెట్టుకొని ఆ విషపురిత కంపెనీల పైన తగు చర్యలు తీసుకునేలా అవసరమైతే వాటిని ఇక్కడనుంచి తరలించేలా ప్రజలు నాయకులు స్పందడించాలని వంశీ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు.







# కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి

## - కార్మిక,ప్రజావ్యతిరేక కేంద్ర ప్రభుత్వ విధానాలు నశించాలీ - సిఐటియు ఆధ్వర్యంలో ప్లకార్లతో నిరసన
## : సి ఐ టి యు జిల్లా కోశాది కారి జి భాస్కర్

దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో రోడ్డుపై ప్లకార్డులతో నిరసన చేశారు.అనంతరం సిఐటియు జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కొడ్ ల వలన కార్మికులను కట్టు బానిసలుగా మారే ప్రమాదం ఉందని మండిపడ్డారు.ప్రభుత్వ రంగ సంస్థలను విదేశీ స్వదేశీ కార్పొరేట్లకు అప్పగిస్తూ దేశ సంపదను లూటీ చేస్తుందని విమర్శించారు.గతంలో కార్మికులు పోరాడి సాధించుకున్న 29 రకాల కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్పొరేట్ల పరిశ్రమ ఆధిపతులకు మేలు చేసే విధంగా నాలుగు లేబర్ కోడ్ లను ఈ కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఈ కోడ్ ల వలన కార్మికుల హక్కుల పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.8 గంటల పని విధానాన్ని 12 గంటలకు మారుస్తూ శ్రమ దోపిడీకి పాల్పాడుతుందన్నారు.ఇది పూర్తిగా కార్మిక వ్యతిరేక విధానాలు అని వండిపడ్డారు. పెరుగుతున్న దరలకు అనుగుణంగా కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేసే హక్కుతో పాటు అనేక రకాల సామాజిక హక్కులు కూడా కోల్పోతారని తెలిపారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ ధనవంతులకు మాత్రం లక్షల కోట్ల రూపాయలు రుణాలు మాఫీ చేస్తూ సామాన్య ప్రజలపై ధరల భారాలు వేస్తుందని విమర్శించారు.స్కీం వర్కర్లైన ఆశ, అంగన్వాడి ,మధ్యాహ్న భోజనం, మెప్మ వివిధ రంగాల్లో పనిచేస్తున్న స్కీమ్ వర్కర్ల అందరిని కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు నెలకు 26000 రూ"లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ తో సహా సమగ్ర సామాజిక భద్రత కల్పించాలని నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ (ఎన్ పి ఎం)ను వెంటనే రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ఔట్ సోర్సింగ్ ఫిక్స్ డుటర్మ్ ఎంప్లాయిమెంట్, అప్రెంటిస్, ట్రైనీ విధానాలను వెంటనే రద్దు చేయాలని



పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పథకాన్ని సక్రమంగా అమలు చేసి రోజుకు 600 రూపాయల కూలి చెల్లించాలని, నూతన విద్యా విధానం ఎంఈపి వెంటనే రద్దు చేయాలని,అందరికీ పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.విద్యుత్ సవరణ బిల్లును 2022ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు అన్ని రకాల వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరలు కల్పించాలని, ఆహార భద్రత చట్టానికి హామీ ఇచ్చి ప్రజా పంపిణీ వ్యవస్థను సార్వత్రికం చేయాలని డిమాండ్ చేశారు దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించే విధానాన్ని వెంటనే రద్దుచేసి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,ప్రజావ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధపడతారని ఈ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు మల్లేశం మహేష్, బాబాయి చంద్రకళ లత ,స్వరూప పద్మ కవిత సింధుజ లత లావణ్య నరసవ్వ సునీత విజయలక్ష్మి మమత మాధవి తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారం కాంగ్రెస్ మండల గ్రామాల అధ్యక్షుల ఎన్నిక సమావేశం

కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో మంగళవారం జరిగిన సంవిధాన్ బచావో కొల్చారం మండల గ్రామాల అధ్యక్షులు ఎన్నిక సమావేశ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయ గౌడ్ మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సమస్య పట్ల ప్రస్తావన తెలిపారు అదేవిధంగా కొల్చారం మండలం గ్రామాల అధ్యక్షులు యువత అధ్యక్షులు గురించి ఎన్నిక ఏ విధంగా నిర్ణయాలు తీసుకోవాలి అని సమావేశం నిర్వహించారు బి ఆర్ ఎస్ పరిపాలన కాలంలో పార్టీని అన్ని విధాల ముందుండి నడిపించిన నాగుల గారి మల్లేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండలంలో బలపరిచిన విధానాన్ని ప్రత్యేకంగా ప్రశంసలు తెలియజేశారు మెదక్ జిల్లా గ్రంథాల సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఏ విధంగా ముందుకు తీసుక వెళ్లాలి అనే విధా నాన్ని కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు తెలియజేశారు మండలంలోని గ్రామాల నుంచి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తమ గ్రామ అధ్యక్షుల పత్రాలను నాయకులకు అందించారు ఈ కార్యక్రమంలో సోమన్న గారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ నీ ఏ విధంగా ముందుకు తీసుక వెళ్లాలి అనే విషయాన్ని కార్యకర్తలకు నాయకులకు తెలియజేశారు ఆవుల రాజిరెడ్డి నర్సాపూర్ కాంసెన్సీ ఇంచార్జ్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఒకే గ్రూప్ గా ఉండాలని తెలిపారు సమిష్టిగా ఉండి కాంగ్రెస్ పార్టీ ని బలపరచాలని తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయ గౌడ్ మాట్లాడుతూ నమ్ముకున్న పార్టీని మోసం చేయకుండా పార్టీకి సరైన న్యాయం చేసే విధంగా ముందుకు పోవాలని తెలంగాణ రాష్ట్రం



ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ముందు ముందు పార్టీకి మంచి భవిష్యత్తు ఉందని రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ పియం అవుతారని కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీని బలపరిచి ఆవుల రాజిరెడ్డి నాయకత్వాన్ని ముందుకు తీసుకువెళ్లి రాబోయే ఎలక్షన్లలో ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపించాలని తెలియజేశారు కొల్చారం మండల గ్రామాల నుంచి వచ్చిన వివిధ గ్రామాల నాయకులు తమ గ్రామాల్లో పోటీ చేసే వారి పేర్ల వివరాలను కాంగ్రెస్ పార్టీ నాయకులకు వివరాలను అందించారుఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్చారం మండల అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ జిల్లా అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమన్న గారి రవీందర్ రెడ్డి చిలుముల సువాసిని రెడ్డి అప్పాజీపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫహద్ పాషా గోవర్ధన్ మధుసూదన్ రెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షులు మారెల్లి అనిల్ కొల్చారం కాంగ్రెస్ పార్టీ మండల గ్రామాల నాయకులు కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి



పాపన్నపేట మేజర్ న్యూస్: ఐదు రోజులపాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమానికి ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని పాపన్నపేట మండలం విద్యాధికారి ప్రతాపరెడ్డి సూచించారు . ఐదు రోజులపాటు నిర్వహించే ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ....అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత , ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎంల కోసం ఈ శిక్షణ కొనసాగుతుందన్నారు. ఉపాధ్యాయుల భోదనను మెరుగు పరచటానికి, నూతన విద్యాసంవతనికి ఉపాధ్యాయులను సంసిద్ధులను చేయటానికి, విద్య ప్రమాణాలు పెంచడానికి ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని వెల్లడించారు.ఈ శిక్షణలో మండల పరిధిలోని వివిధ పాఠశాలల నుండి 125 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి తో పాటు ఆర్ పి లు రవిందర్ రెడ్డి, ఆనందం, వినిత, సంతోష్, రాజు, సిద్దయ్య, CRP\T, MIS పాల్గొన్నురు.

# ఘనంగా అలయన్స్ క్లబ్ కమిటీ ఎన్నిక

## : జోనల్ చైర్మన్గా పోల్కంపల్లి నరేందర్



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్ నేషనల్ సంస్థ కుకునూరు పల్లి మండల కమిటీని ఎన్నుకున్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో పోల్కంపల్లి నరేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్ నేషనల్ కుకునూరుపల్లి మండల కమిటీని ఎన్నుకున్నారు.జోనల్ చైర్మన్ గా పోల్కంపల్లి నరేందర్ ను మండల అధ్యక్షుడిగా మిట్టపల్లి ఋషి, సభ్యులుగా శ్రీకాంత్ రెడ్డి, నరసింహ చారి ,కనకయ్య, మల్లం ఐలయ్య, సుదర్శన్ చారి తదితరులను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ సమాజ సేవ,ఆపదలో ప్రజలను ఆదుకోవాలని సదుద్దేశంతో నే ఈ సంస్థను స్థాపించడం జరిగిందని దేశవ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టామని సిద్దిపేట జిల్లాలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి నిరుపేదలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. కుకునూరుపల్లికి వైకుంఠ రథం, శవపేటిక గ్రామానికి అందజేస్తామని నిరుపేద కుటుంబాలకు వివాహానికి పుస్తె మట్టలు ఇతర సామాగ్రిని అందజేస్తామని,చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం,శ్రీమంత కార్యక్రమాలు నిర్వహిస్తామని పోల్కంపల్లి నరేందర్ కుకునూర్ పల్లి గ్రామానికి చేస్తున్న సమాజసేవను గుర్తించి ఆయనను జోనల్ చైర్మన్ గా నియమించామని దీంతో ఆయన బాధ్యత మరింత రెట్టింపు అయింది అని నూతనంగా ఎన్నుకోబడిన మండల కమిటీ ఎప్పటికప్పుడు సమాజ సేవా కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలవాలనివారు కోరారు.

# బీరప్ప జాతరకు వచ్చి - అడవిలో సచ్చిన వజ్జ మల్లవ్వ

## - సూరారం అడవి లో కుళ్లిన మహిళా మృతదేహ అస్థిపంజరం లభ్యం



చిన్న శంకరంపేట మేజర్ న్యూస్ : గత మార్చ్ నెలలో చిన్న శంకరంపేట మండలం బాగిర్తి పల్లి గ్రామంలో జరిగిన బీరప్ప జాతరకు హాజరైన నిజాంపేట మండలం రజాక్ పల్లి గ్రామానికి చెందిన వజ్జ బాలమల్లవ్వ (54)తప్పిపోయిందని కుటుంబ సభ్యులు చిన్నశంకరంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు మార్చ్ 14 వ తేదీన మహిళా మిస్సింగ్ పై కేసునమోదు చేసిన ఎస్ ఐ నారాయణ గౌడ్ తమ సిబ్బంది తో దర్యాప్తు -గాలింపు చర్యలు చేపట్టారు ఇందులో భాగంగా ఈ రోజు సూరారం అడవిలో కుళ్లిపోయిన అస్థిపంజర మృతదేహం లభ్యమైంది ఈ మృత దేహం వజ్జ మల్లవ్వ దిగా గుర్తించారు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం

## - హాజరైన మాజీ ఎమ్మెల్యే పద్మహాదేవేందర్

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని మహర్షి ల కళ్యాణ మహోత్సవాన్ని గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి, కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని మహర్షి ల కళ్యాణ మహోత్సవాన్ని గౌడ సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం గొప్ప విషయం అన్నారు. గ్రామాలలో ప్రజలు భక్తి మార్గంలో పయనించడానికి ఇదొక మంచి నిదర్శనం అని ఆ రేణుక ఎల్లమ్మ కృపతో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామ గౌడ కులస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గౌడ కులస్తులు వారిని శాలువాతోసన్మానించారు. ఈ కార్యక్రమంలో పురోహితులువేలేటి విశ్వేశ్వర శర్మ, మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,సొసైటీ చైర్మన్ లు బాపురెడ్డి,అందే కొండల్ రెడ్డి,బిజ్జాసంపత్,మాజీ ఎంపీటీసీ బాల్రెడ్డి,చింతల స్వామి,పున్న వెంకటస్వామి,



మాజీ కోఆప్షన్ లు మహమ్మద్ గౌస్,అబ్దుల్ అజీజ్,చల్మేటి నాగరాజు, రాములు గౌడ్,మావురం రాజు,ఆకుల మహేందర్,మాజీ సర్పంచ్ గోపరి నర్సింలు,నారా గౌడ్,లక్ష్మీనర్సింలు, రంజిత్ గౌడ్,వెంకటేశం, తాడెం మల్లేశం,నగేష్, నాయిని లక్ష్మణ్,మహేష్,నగేష్ యాదవ్, యాదగిరి,మోహన్ రెడ్డి, గౌడకులస్తులురాజాగౌడ్, దుబ్బ రాజా గౌడ్,శ్రీనివాస్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి

మిరుదొడ్డి , మేజర్ న్యూస్........కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి మద్దెల అంజయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మిరుదొడ్డిలో ఆయన మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తిగా కాలరాస్తుందని మండిపడ్డారు. కేంద్రం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి సిఐటియు ఆధ్వర్యంలో నిరంతరం ఉద్యమిస్తామన్నారు. కార్మికులు ఏకమై కార్మిక వ్యతిరేక చట్టాలను తీపి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు మల్లేశం, నవీన్, మహేష్, రాజు, దేవదాసు, కిష్టయ్య, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డంతా గుంతలే.... పాలన అంతా మాటలే..

**- రోడ్డుకి రంధ్రం.. పాలనకి పతనం - ఇంద్రేశం డెవలప్మెంట్ గుంతలో పడిపోయింది - నరకం నడుస్తోంది గుంతల మీదుగా**
**- ప్రయాణికుల ఇక్కట్లు - జారిపడితే గాల్లో ప్రాణాలు - ఇది ఇంద్రేశం రోడ్డు పరిస్థితి - నిత్యం రాజకీయ నాయకులు తిరిగే రహదారి**
**- ఏ నాయకుడు పట్టించుకుంటాడు మా ఇంద్రేశం గ్రామాన్ని**

పటాన్ చేరు మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు నియోజకవర్గ పరిధిలోని ఇంద్రేశం గ్రామ పంచాయతీ ప్రధాన రోడ్ ఇబ్బడి ముబ్బడిగా ఉంది. పటాన్చెరు నుండి కంజర్ల వరకు రోడ్ అంతా గుంతల మయంగా మారిపోయాయి, వాహనదారులు ఈ రోడ్లపై ప్రయాణం చేయాలంటే నరకయాతన పడుతున్నారు. నిత్యం ఈ రోడ్డు మీదిగానే పరిశ్రమలకు ప్రయాణం చేస్తుంటారు వాహనదారులు.. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేస్తున్నామని చెబుతున్నారు. పాల వ్యాపారి దగ్గర నుండి మొదలుపెడితే ప్రతి ఒక్కరూ ఈ రహదారి వెంటే ప్రయాణం చేస్తుంటారు.
10 నెలలు గడుస్తున్న అర సెకండ్ పట్టించుకోని అధికారులు– రోడ్డును బాగు చేయలేని అధికారులు ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు. జారిపడితే అంతే... ప్రాణం గాల్లో కలిసినట్టే అంటున్న మోటార్ సైకిల్ ప్రయాణికులు ఎప్పుడు ఈ రోడ్డుకి మోక్షం వస్తుందో అని మొరపెట్టుకుంటున్నారు. అడుక్కోగుంత అరగజం లోతు ఎలా మేము ఈ రోడ్ల పై ఎలా ప్రయాణం చేయాలి అంటున్న



ప్రయాణికులు, ఇంద్రేశం గ్రామస్తులు మాట్లాడుతూ... పటాన్ చేరు నియోజకవర్గ చుట్టుపక్కల ఉన్న గ్రామాలు పటాన్ చేరు కు వచ్చి ఇతర ఇతర సామాగ్రిలు కానీ ఏ షాపింగ్ చేయాలన్న గాని పటాన్ చేరు కు –రావాలి కాబట్టి చిన్న వ్యాపారి నుండి పెద్ద వ్యాపారి వరకు మెయిన్ టౌన్ పటాన్ చేరు రావాలి కాబట్టి రోడ్లు అన్ని బాగు చేయాలి అని వేడుకుంటున్నారు.

# రైతులకు సరిపడా ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాలి

## :ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ



రామాయంపేట మేజర్ న్యూస్: రామాయంపేట పట్టణంలోని ఫర్టిలైజర్ షాప్ లలో ఈ వానకాలం అనుకున్న గడువు కంటే ముందుగానే వర్షాలు కురిసే నేపథ్యంలో విత్తన డీలర్లు రైతులకు సరిపడా ఎరువులు విత్తనాలను నిల్వ చేసుకోవాలని ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ నారాయణ డీలర్లను ఆదేశించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయంపేటలోని పలు దుకాణాలలో తనిఖీ నిర్వహించారు వచ్చే సీజన్కు సరిపడా ఎరువులు విత్తనాలను ముందస్తుగానే నిల్వ చేసుకొని రైతులకు అందుబాటులో ఉంచాలని విత్తన చట్టం ప్రకారం ఎరువుల చట్టం ప్రకారం లోబడి మాత్రమే వ్యాపారం నిర్వహించాలని నియమ నిబంధనలు అతిక్రమించినట్టయితే చర్యలు తప్పవని ఆదేశించారు ఈ సందర్భంగా రైతులు



ఆదికృత లైసెన్సు కలిగిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను ఎరువులను కొనుగోలు చేయాలని కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా బిల్లును తీసుకోవాలని ఈ బిల్లును సీజన్ చివరి వరకు జాగ్రత్తగా ఉంచుకోవాలని, కొందరు గ్రామాల్లో పర్యటిస్తూ విత్తనాలను కానీ ఎరువులను గాని అమ్మడానికి ప్రయత్నిస్తే అలాంటి వివరాలను వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలని వారి వద్ద ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదని రైతులకు సూచించడం జరిగింది.

# ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూములు కాపాడండి

## : ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజీపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 180,181,182 లోని ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని వెంటనే అధికారులు స్పందించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ అధికారులను విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైన భూములను విచారణ జరిపి ప్రభుత్వ భూములకు ప్రహరీ గోడ ఏర్పాటుచేసి రక్షించాలని కోరారు. పారదర్శకతతో ప్రభుత్వ భూములను రక్షించి నిరుపేదలకు ప్లాట్లను కేటాయించాలని కోరారు.

# బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి అండగా కంఠారెడ్డి తిరుపతి రెడ్డి



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేటమండల కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట సాధన ఉద్యమకారుడు మహ్మద్ ముస్తఫా ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని మే 17న పరామర్శించి వారి కూతురి పేరున 25000/- ఫిక్స్డ్ డిపాజిట్ చేస్తా అని మాట ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాటకు కట్టుబడి మంగళవారం వారి కుటుంబ సభ్యులకు 25000/- ఫిక్స్డ్ డిపాజిట్ బుక్ ను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ కారుడుని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు ప్రతి ఒక్క కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాగరాజు, సొసైటీ చైర్మన్ లు అందే కొండల్ రెడ్డి, బాపురెడ్డి, మవురంరాజు,పాగాల సతీష్, మాజీ ఎంపిటిసి చింతల స్వామి, బాల్ రెడ్డి, రాములు గౌడ్,లక్ష్మినర్సింలు, సూరా మల్లేశం,నగేష్,దుర్గయ్య,వైస్ తిరుమల్ గౌడ్,శివ,ఎల్లం యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# జాలపల్లిలోఇసుక డంపులు సీజ్



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో అక్రమంగా నిల్వచేసిన ఇసుక డంపులను సీజ్ చేసినట్లు దూల్మిట్ట తహసిల్దార్ సింహాచలం మధుసూదన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ శివారులోని వ్యవసాయ పొలం వద్ద గ్రామంలోని ఇండ్ల వద్ద సుమారు 20 స్థలాలలో ఎలాంటి అనుమతులు లేకుండా నిల్వ చేసిన 100కు పైగా ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకను సీజ్ చేయడం జరిగిందన్నారు. సీజ్ చేసిన ఇసుకను ఎవరు ముట్ట వద్దని ఎవరైనా అట్టి ఇసుకను ముట్టినట్లయితే కేసులు నమోదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టారీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవీందర్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టరు గరిమా అగ్రవాల్

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : హుస్నాబాద్ పట్టణ మహిళ ల ఆరోగ్య సంక్షేమంలో భాగంగా మంగళ వారం రోజున తిరుమల గార్డెన్ లో రాష్ట్ర రవాణా , బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు జిల్లా ఋతు ప్రేమ హెల్త్ సొసైటీ సాకారం తో అవగాహన సదస్సు కు జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... హుస్నాబాద్ పట్టణ మహిళా సంఘాల మహిళలకు నెలసరి క్రమంలో భాగంగా ఉపయోగించే ప్యాడ్స్ వలన కలిగే అనార్ధాల గురించి తెలియజేస్తూ మెంస్ట్రూవెల్ కప్స్ వాడకం మరియు కలిగే ప్రయోజనాల గురించి అవగాహన సదస్సు నందు వివరంగా తెలియచేయడం





జరిగింది. ప్రతి ఒక్క మహిళ తప్పనిసరిగా ఉపయోగించి ఇంకొకరికి ఆదర్శంగా ఉండాలని తెలిపారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ మహిళా సంఘాల సభ్యులకు ఉచిత మెంస్ట్రూవెల్ కప్స్ ను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున్, సిడిపిఓ సౌమ్య, మెడికల్ ఆఫీసర్ మైమున, మెప్మా ఎడిఎంసి సంతోషి,పంచాయతీ కార్యదర్శి మాధవి, తాజా మాజీ మహిళా ప్రజా ప్రతినిధులు చైర్మన్ ఆకుల రజిత, నళినీ దేవి మరియు ఆర్ పి లు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు మరియు మహిళా సంఘాల సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించిన డిపిఓ యాదయ్య




రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో మంగళవారం జిల్లా పంచాయతీ రాజ్ అధికారి యాదయ్య,గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు.గ్రామంలోని నర్సరీ,పల్లె ప్రకృతి వనం, సెగ్రిగేషన్ షెడ్ ను క్రిమాటోరియాన్ని పరిశీలించారు. గ్రామపంచాయతీ సిబ్బందికి చెత్త సేకరణ పారిశుధ్యం గురించి తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకట నరసింహారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండువగ శ్రీ భూ,నీలా,సమేత శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం

**- వేలాదిగా పాల్గొని తిలకించి తరించిన భక్తజనం - ప్రత్యక్షంగా పర్యవేక్షించిన చిన జీయర్ స్వామి**

సిద్దిపేట,మేజర్ న్యూస్ : సిద్దిపేట పట్టణంలోని శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయ స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలోని శ్రీనివాస ధ్యాన మందిరంలో మంగళవారం ఉదయం తీర్థగోష్టిలో చిన్న జీయర్ స్వామి ప్రత్యక్షంగా పాల్గొని వేలాదిగా తరలివచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాన్ని అందజేశారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికలో శ్రీ భూ,నీలా,సమేత శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు చిన్నజీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో.కళ్యాణ మహోత్సవం తిలకించడానికి వచ్చిన భక్తులు కళ్యాణ ఘట్టాన్ని తెలియజేయస్తూ చిన్న జీయర్ స్వామి వివరించిన తీరుకి మంత్రముగ్ధులై ఆసాంతం కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు భక్తులు.అనంతరం కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు.భక్తులకు ఎక్కడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా కళ్యాణ మహోత్సవంలో,తీర్థ గోష్టిలో,అన్న ప్రసాద వితరణలో పకడ్బందీ ఏర్పాట్లు చేశారు ఆలయ ధర్మకర్తలు,పాలనాధికారి.

ఇక ఈ కళ్యాణ మహోత్సవంలో స్ధానిక ఎమ్మెల్యే,మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు,స్ధానిక ఎంపీ రఘునందన్ రావు కుటుంబ సమేతంగా విచ్చేసి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.









## మే 23న జహీరాబాద్ లో జరగబోయే సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్ల గురించి చర్చించిన

**- రాష్ట్ర వైద్యారోగ్య, శాఖ మంత్రి దామోద రాజనరసింహ**
**- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**
**- జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్**
**- నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**






నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గానికి ఆర్ఓబి, నిమ్జ్ రోడ్డుతో పాటు ఇతర అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన కార్యక్రమం మరియు వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా మంగళవారం సీఎం పర్యటన మరియు సభ స్థలాల గురించి చర్చించిన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ సంగారెడ్డి జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు





రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం మండలానికి సంబంధించి 32 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నుండి అభివృద్ధి సేవ సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళు న్నామన్నారు. భవిష్యత్ తరాల వారు మంచిగా చదువుకోవాలనే ఉద్దేశంతో రామాయంపేటలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. అనంతరం రాంపూర్ లో రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. గౌడ కులస్తులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో రాజిరెడ్డి, డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ,ఆర్ ఐలు ఇమాద్, ప్రీతి,సీనియర్ అసిస్టెంట్ రమేష్,ఎంపీఓ ప్రవీణ్, మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,సుప్రభాత రావు, పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్, పంజా మహేందర్,మాజీ సర్పంచులు అమర సేనా రెడ్డి మాజీ సర్పంచ్,కొమ్మాట సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ కొమ్మటబాబు, మధుసూదన్ రెడ్డి, దేమే యాదగిరి,నాగరాజు,వినోద్ నాయక్, శ్రీనివాస్ నాయక్,తుమ్మల రమేష్,కాసా రాజేశం,భాస్కర్ గౌడ్,మహేష్,బోయిని చంద్రం, లక్ష్మారెడ్డి,కాకి రాజయ్య, సులేమాన్, కరుణాకర్ రెడ్డి, రవి నాయక్,లక్ష్మా గౌడ్, కనకరాజు, రిషికేష్,గుమ్మల అజయ్,గరుగుల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనతో అందరూ ఆనందంగా ఉండాలి



## : అంబాజీపేట లో రేణుక ఎల్లమ్మ జాతర హాజరైన : మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు

చిన్న శంకరంపేట మేజర్ న్యూస్ : రేణుకా ఎల్లమ్మ తల్లి దీవెనతో నియోజక వర్గంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆకాంక్షించారు. మంగళ వారం ఆయన మండల పరిధిలోని అంబాజీపేట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనం గా నిర్మించిన రేణుకా ఎల్లమ్మ దేవాలయం లో అమ్మవారి ప్రతిష్ఠా మహోత్సవం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రోహిత్ రావు అమ్మవారిని తన అనుచరులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలసి దర్శించు కున్నారు.

# ఆర్విఎం ఆస్పత్రిలో... అరుదైన చికిత్స విజయవంతం

## – అన్నవాహిక నుండి త్రిభుజాకారంలో ఉన్న ఎముక తొలగింపు : ఆసుపత్రి సీఈఓ దేవరకొండ శ్రీనివాస రావు

ములుగు మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా, ములుగు మండలం, లక్ష్మక్కపల్లి ఆర్విఎం ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స విజయవంతమైంది. ఈ సందర్భంగా ఆర్విఎం ఆసుపత్రి, మెడికల్ కళాశాల సీఈవో దేవరకొండ శ్రీనివాసరావు మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. గజ్వేల్ నియోజకవర్గం, ఇటిక్యాల గ్రామానికి చెందిన తాడూరి యాదగిరి(65) గత మంగళవారం ఓ శుభకార్యంలో పాల్గొనగా, ఆ



విందులో ఆహారం భుజించే సమయంలో అనుకోకుండా త్రిభుజాకారంలో ఉన్న ఎముక మింగేశాడు. ఈ క్రమంలో ఆ ఎముక గొంతు ద్వారా అన్నవాహిక వద్దకు వెళ్లి నిలిచిపోయింది. దీంతో ఆయన శ్వాసపరమైన ఇబ్బందులు ఎదుర్కోవడం, ఆహార సమస్య తలెత్తడం, కడుపునొప్పి తీవ్రమవడం తదితర సమస్యలు ఉత్పన్నమవడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆర్విఎం ఆసుపత్రి వైద్యులను సంప్రదించారు. వెంటనే స్పందించిన సంబంధిత విభాగం హెచ్ఓడి డాక్టర్ శ్రీనివాస్, మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ అభిషేక్,



డాక్టర్ గోపికృష్ణ, డాక్టర్ వరుణ్, డాక్టర్ భావన, డాక్టర్ శ్రీనివాస్ బృందం రోగి యాదగిరికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అన్నవాహిక చివరలో త్రిభుజాకారంలో ఉన్న ఎముక ఉన్నట్లు గుర్తించారు. రోగి యాదగిరి అత్యవసర పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని సమస్య పరిష్కారానికి అధునాతనమైన వైద్యం గ్యాస్ట్రోస్కోపీలో నూతన సాంకేతికతను వినియోగించి ఓవిఎస్కో చికిత్స ద్వారా వైద్యుల బృందం సురక్షితంగా ఎముకను తొలగించింది. సమర్థవంతంగా ఆపరేషన్ పూర్తి కావడం, రోగికి తక్షణ నొప్పి నివారించడంతో సులభంగా ఆహారం తీసుకోవడం జరుగుతుంది. ఆపరేషన్ విజయవంతం కావడంతో ఆసుపత్రి యాజమాన్యానికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అయితే తమ ఆసుపత్రిలో అపార అనుభవం, నిష్ణాతులైన వైద్యులచే ఎన్నో క్లిష్టమైన ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసినట్లు సంస్థ చైర్మన్ డాక్టర్ యాకయ్య, సీఈవో దేవరకొండ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ముఖ్యంగా రోగి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించగా, లాభాపేక్షతో కాకుండా సేవాభావానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. రూ 15 లక్షల ఖర్చు అయ్యే ఈ ఆపరేషన్ ఉచితంగా నిర్వహించినట్లు వారు వివరించారు.

# ప్రైమరీ ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేటమండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో మంగళవారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి యాదగిరి మాట్లాడుతూ ప్రోగ్రాం ఇన్ కెపాసిటీ ఫర్ బిల్డింగ్ కార్యక్రమంలో భాగంగా 5 రోజులపాటు ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో 62 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారని పాఠశాలలో వెనుకబడిన విద్యార్థులకు మంచి విద్యను అందించాలని లక్ష్యంతో శిక్షణ తరగతులు ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహన్, వెంకటేష్,శ్రీకాంత్, మహేశ్వర్, పరశురాములు రాజు, ప్రవీణ్, స్వప్న,రాజశేఖర్,సాగరిక, తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు 5 రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమం

కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండల విద్యాధికారి సత్యనారాయణ రావు మాట్లాడుతూ నీతి నుండి కొల్చారం కేజీబీవీలో ప్రాథమిక స్థాయి ఎల్ ఐ ఫ్ హెచ్ఎం లు మరియు స్ జి టి ఉపాధ్యాయులకు ప్ కెపాసిటీ బిల్డింగ్ పై 5 రోజుల మండల స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతుందని అనితెలియజేశారు, ఈ శిక్షణా కార్యక్రమం 20-5-25 నుండి 24-5-25 వరకు నిర్వహించబడుతుంది. ఇట్టి ఐదు రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, శిక్షణ కార్యక్రమానికి సమయపాల నా పాటించాలని ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల నుంచి 77 ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులు మరియు ప్రాథమిక ఉపాధ్యాయులు 5 హాజరు కావడం జరుగుతుందని తెలియజేశారు.



ఈ శిక్షణ కార్యక్రమానికి మండల విద్యాధికారి సత్యనారాయణ రావు మరియు రిసోర్స్ పర్సన్లు ఎగొండ, సత్యనారాయణ, సిద్దు, అంజయ్య, యాదవ రెడ్డి, శ్రీరామ్, కరుణాకర్, శశాంక్, టెక్నికల్ పర్సన్ సంపత్ కుమార్ మరియు సిఆర్పిలు సాయికుమార్ శ్రీనివాస్ రాములు తోపాటు మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ యజ్ఞం



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ అర్చకుడు పానుగంటి తిరుపతయ్య వైదిక నిర్వహణలో హనుమాన్ మాలాధార దీక్ష స్వాముల ఆధ్వర్యంలో హనుమాన్ యజ్ఞాన్ని శాస్త్రోపకంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, నవగ్రహ పూజ, పూర్ణాహుతి, ఆంజనేయ స్వామికి చందనాభిషేకం, భజన తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలాధారణ దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

## : తహసిల్దార్ మధుసూదన్




మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లను వేగవంతం చేయాలని దూల్మిట్ట తహసిల్దార్ సింహాచలం మధుసూదన్ అన్నారు. మంగళవారం దూల్మిట్ట మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సంత నిర్వాహకులు చూసుకోవాలి అన్నారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తూకం వేసి కొనుగోళ్ళను వేగవంతం చేయాలన్నారు. తూకం వేసిన ధాన్యం బస్తాలను వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు అధికారులు నిర్లక్ష్యం వహించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది సెంటర్ నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారం కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీలు:



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం గ్రామంలో మంగళవారం బాబా గార్డెన్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన కొల్చారం మండల గ్రామాల్లోని నూతన కమిటీల గ్రామాల పార్టీ అధ్యక్షుల ఎన్నిక ఏ విధంగా ఎంచుకోవాలి కాంగ్రెస్ పార్టీ గ్రామాల్లో ఏ విధంగా బలపరిచి ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విధంగా చేరవేయాలి అనే కార్యక్రమం మంగళవారం కొల్చారం మండల హెడ్ క్వార్టర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కొల్చారం మండల అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు సమావేశమై వారి యొక్క అభ్యంతర పత్రాలను కాంగ్రెస్ పార్టీ నాయకులకు గ్రామాలు వారిగా అందించారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గ్రంధాలయాల సంస్థ చైర్ పర్సన్ చిలుముల సువాసన రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోమన్న గారి రవీందర్ రెడ్డి మండల సీనియర్ నాయకులు యేళ్లు గారి శ్రీనివాస్ రెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షులు అనిల్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పడిపోయిన రియల్ ఎస్టేట్

**- ఏడాదిగా నిలిచిన భూముల కొనుగోలు, అమ్మకాలు - రిజిస్ట్రేషన్ శాఖకు భారీగా తగ్గిన ఆదాయం**

**- ఏడాది కాలంగా తగ్గిన ప్లాట్లు. అపార్ట్మెంట్ల అమ్మకాలు - ఉమ్మడి మెదక్ జిల్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారం డమాల్**

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : ఉమ్మడి మెదక్ జిల్లాలో భూముల క్రయ విక్రయాలు తగ్గడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఢమాల్ అయింది. సంవత్సరం కాలంగా ప్లాట్లు, ఇళ్లు, ఇళ్ల స్థలాల అమ్మకాలు తగ్గడంతో ఎక్కువగా రిజిస్ట్రేషన్లు కావడం లేదు. ఒకేసారి రియల్ ఎస్టేట్ పడిపోవడంతో స్థలాలు కొనేందుకు ఎక్కువ మంది ముందుకు రావడం లేదు. అపార్ట్మెంట్ల నుంచి ఇళ్ల వరకు అమ్మకాలు జరగడం లేదు. వెంచర్లు వేసినా కొనేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. ఉమ్మడి జిల్లా పరిధిలో ఎక్కువ రియల్ ఎస్టేట్ పై గత కొన్నేళ్లుగా పెట్టుబడులు పెట్టిన వారు ఒకేసారి తగ్గిపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ప్లాట్ల అమ్మకాలు జరగక ఇబ్బందులు పడుతున్నారు. రియల్ ఎస్టేట్ తగ్గడం వల్ల స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖపై





ఆ ప్రభావం ఎక్కువగా పడింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది గణనీయంగా పడిపోయింది. ప్రభుత్వం గత సంవత్సరం కంటే 10 శాతం పెంచి టార్గెట్ ఇవ్వడంతో అధికారులు రిజిస్ట్రేషన్లపై దృష్టిపెట్టి పనిచేస్తు న్నారు. రియల్ ఎస్టేట్ తగ్గడంతో ఆదాయం కూడా గణనీయంగా పడిపోయింది.

ఉమ్మడి మెదక్ జిల్లాలో భూముల క్రయ విక్రయాలు తగ్గడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఢమాల్ అయింది. సంవ త్సరం కాలంగా ప్లాట్లు, ఇళ్లు ఇళ్ల స్థలాల అమ్మకాలు తగ్గడంతో ఎక్కువగా రిజిస్ట్రే షన్లు కావడం లేదు. ఒకేసారి రియల్ ఎస్టేట్ పడిపోవడంతో స్థలాలు కొనేందు కు ఎక్కువ మంది ముందుకు రావడం లేదు. ఆపార్ట్ మెంట్ల నుంచి ఇళ్ల వరకు అమ్మకాలు జరగడం లేదు. వెంచర్లు వేసి నా కొనేందుకు ఎవరూ ముందుకు రావ డం లేదు. ఉమ్మడి జిల్లా పరిధిలో ఎక్కు వ రియల్ ఎస్టేట్ పై గత కొన్నేళ్లుగా పెట్టు బడులు పెట్టిన వారు ఒకేసారి తగ్గి పోవడంతో ఆందోళన చెందు తున్నారు. ప్లాట్ల అమ్మకాలు జరగక ఇబ్బందులు. పడుతున్నారు. రియల్ ఎస్టేట్ తగ్గడం వల్ల స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖపై ప్రభావం ఎక్కువగా పడింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం గణనీయంగా పడిపోయింది.. ప్రభుత్వం గత సంవత్సరం కంటే 10 శాతం పెంచి టార్గెట్ ఇవ్వడంతో అధికారులు రిజిస్ట్రేషన్లపై దృష్టిపెట్టి పనిచేస్తున్నారు. రియల్ ఎస్టేట్ తగ్గడంతో ఆదాయం కూడా గణనీయంగా పడిపోయింది.

**ఏడాదిగా నిలిచిన క్రయవిక్రయాలు**

ఉమ్మడి మెదక్ జిల్లాలో గడిచిన సంవత్సరం కాలంగా ఇళ్లస్థలాలు, ఓపెన్ ప్లాట్లు ఎక్కు వగా అమ్మకాలు జరగడం లేదు. ఉమ్మడి
జిల్లా పరిధిలోని అన్ని మున్సిపాలిటీ లతో పాటు మండల పరిదిలో రియల్ ఎస్టేట్, జిల్లా పరిధిలో ఆపార్ట్మెంట్ల నిర్మా ణం కూడా పెరిగింది. ఓపెన్ ప్లాట్లతో పాటు ఆపార్ట్ మెంట్ల కొనుగోలుకు ఎక్కు మంది మొగ్గు చూపక పోవడం వల్ల అమ్మకాలు జరగడం లేదు. రెండు సంవ త్సరాల కిందతో పోలిస్తే క్రయ విక్ర యాలుభారీగా నిలిచిపోయాయి. ఓపెన్ ప్లాట్లతో పాటు ఆపార్ట్మెంట్ల అమ్మకాలు తగ్గడం వల్ల ఆ ప్రభావం. రిజిస్ట్రేషన్లపై పడింది. గతంలో వెంచర్లు చేసిన ఆపా ర్మెంట్ల నిర్మాణం చేపట్టిన మొదలు పెట్టినప్పటి నుంచి అమ్మకాలు జరిగేవి, కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తు న్నారు. బఫర్ జోన్, నాలా కన్వర్షన్తో పాటు ఇతర అంశాలు పరిశీలించిన మీద టనే కొనుగోలు చేస్తు న్నారు. గతంలో వెంచర్లు చేసిన వారు నాలా కన్వర్షన్లు చేయకపోవడం చెరువు



శివాల్లో వెంచర్లు చేసిన కొనుగోలు చేశారు. ప్రస్తుతం కూల గొట్టే అవకాశం ఉండటంతో ఎక్కువ మంది ముందుకు రావడంలేదు. రిజిస్ట్రీ షన్లు తగ్గడం వల్లనే ఆ శాఖకు భారీగా ఈ సంవత్సరం ఆదాయం తగ్గిపోయింది.

**గజాల చొప్పున అమ్మకం..**

ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. ఉమ్మడి జిల్లా పరిధిలో వీటిపై పెట్టుబడి పెట్టిన వారు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా సంవ త్సరం కాలంగా మాత్రం క్రయ



విక్ర యాలు పెరగడం లేదు. ఇండిపిండెంట్ల ఇళ్ల అమ్మకాలు కూడా తగ్గాయి ఇండిపెం డెంట్ ఇళ్లు, అపార్ట్మెంట్ నిర్మాణం చేస్తు న్న బిల్డర్లు బ్యాంక్ రుణాలు ఇంక్ రుణాలు ఇప్పిస్తున్న కొనుగోలు చేసేందుకు మాత్రం ఎక్కువ నుంది ముందుకు రావడం లేదు. ఉమ్మ డి జిల్లా పరిధిలో హైడ్రా ఎఫెక్ట్ కూడా కనిపిస్తుంది. హైదరాబాద్ బహుళ అంత స్తుల భవనాలను కూడా కూల్చివేస్తుం డటంతో అన్ని పరిశీలించిన తర్వాతనే రియల్ ఎస్టేట్ వ్యాపారం వ సాగింది. పెద్ద ఎత్తు కొనుగోళ్ళు జరగడం వా సాటిగా మారింది.

**జనాల్లో ఆర్థిక మాంద్యం**

రియల్ ఎస్టేట్ మార్కెట్ పరిస్థితి ఒక్క గ్రామీణ ప్రాంతాల్లో ఎకరాల కొద్ది భూములను విక్రయిస్తూ వచ్చిన వారం దరూ గడిచిన పదేళ్ళ కాలంలో ఒక్కసా రిగా రూట్ మార్చారు. వ్యవసాయ భూ ములను గుంటలుగా.. గజాలుగా మారీ ర్చి వ్యవసాయ భూములను అమ్మకానికి పెట్టారు. అయినా కూడా విపరీతమైన డిమాండ్ పెరిగింది. పట్టణాలకు దూరం గా ఉండే ప్రాంతాల్లో పది గుంటల స్థలా ల చొప్పున ప్లాట్లుగా మార్చి పాం ల్యాండ్.. రిసార్ట్స్ పేరిట విక్రయాలు జరి పారు. ఏదో రకంగా భూములను కొనడం.. అమ్మడం అనేది ఒక నిరంతర ప్రక్రియగా మారింది. స్థలాలు కొనడం.. తిరిగి అమ్మడం.. ఇలా చేతులు మారు తూ ధరలు ఒకటికి నాలుగింతలు పెరిగినా కొనుగోలు చేసే వారు వెనుకడ కపోవడం గమనార్హం. మెదక్ జిల్లా కేంద్రం పరిసరాల్లో ఎక్కడ చూసినా గుంట స్థలం 10 లక్షల రూపాయలకు పైనే ఉండటం పరిస్థితికి అద్దం పడు తోంది. గడిచిన ఐదారేళ్ళు జిల్లాలో రియ
సారిగా మారిపోయింది. ప్రజల్లో కొను గోలు శక్తి పడి పోయింది. ప్లాట్లు, సాగు భూములు కొనేందుకు ఆసక్తి చూపడం లేదు. ప్లాట్లు అమ్మకానికి పదుల సంఖ్య లో ఉంటుంటే కొనుగోలు చేసే వారు ఒకరిద్దరు కూడా ముందుకు రాక పోవడం ప్రస్తుత పరిస్థితికి అద్దం పడు తోంది. అత్యవసరాల కోసం ప్లాట్లు అమ్ముకుందామని ముందుకు వచ్చినా కొనుగోలు చేసేందుకు ఎవరూ రావడం లేదు. ఉమ్మడి రాష్ట్రంలో చుక్కనీళ్లు రాక ఎడారిని తలపించిన భూములకు రైతు బంధు, పుష్కలంగా నీళ్లు, 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడంతో రైతులు సం టలు బాగా పండించారు. గతంలో ని త్యంవందకుపైగా డాక్యుమెంట్లు వచ్చిన రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సిబ్బంది. ఖాళీగా ఉంటున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం మీద ఆధారపడి జీవనం సాగి స్తున్న వేలాది మంది ఏజెంట్లకు ఉపాధి కరువైంది. ఆయా కుటుంబాలు ఆర్థికం గా చిన్నాభిన్నమయ్యాయి. భూములు, స్థలాలు ఉన్న వారు కేవలం తాకట్టు పెట్టు కోవడానికి తప్ప మరెందుకు అవి పనికి రాకపోవడంతో ఆందోళన చెందుతున్నా రు. మార్కెట్ కు పూర్వ వైభవం వస్తే జిల్లాలో అన్ని రంగాలు గతంలో చది రిగా పుంజుకోవని చెబుతున్నారు.

## మర్వెల్లి లో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి స్థల పరిశీలన



వట్టిపల్లి .సూర్య మేజర్ న్యూస్ : వట్పల్లి మండలంలోని మర్వెల్లి గ్రామంలో, గ్రామ పంచాయతీ కార్యాలయం ,చావిడి శిథిలావస్థలోకి చేరుకున్నవి. నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మించుటకు ఎంపీడీవో ,ఎంపీవో, సెక్రటరీ అందరు కలిసి మంగళవారం, స్థల పరిశీలన చేసినారు. పాత పంచాయతీ కార్యాలయం ,చావిడిని తొలగించి నూతన భవనం నిర్మించాలని గ్రామస్తులు సూచించినట్లు తెలిసింది. నూతన భవన నిర్మాణానికి , ఆరోగ్యశాఖమంత్రి, దామోదర రాజనర్సింహ, రూపాయలు 20 లక్షలు మంజూరు చేసినందుకు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపినారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అంజయ్య, ఎం పి ఓ ఖజానాసిరుద్దీన్ ,ఏ ఈ, హౌసింగ్ ఏఈ, పీ సంగమేశ్వర్, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం



రేగోడు మేజర్ న్యూస్:ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభించామని ఎంఈవో గురునాథ్ ఓ ప్రకటనలో తెలిపారు.ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఐదు రోజులు ఈ శిక్షణ కార్యక్రమం రేగోడ్ జిల్లాపరిషత్ స్కూల్ లో నిర్వహిస్తామన్నారు.ఈ శిక్షణ కార్యక్రమానికి ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ తప్పకుండా హాజరుకావాలని తెలిపారు. ఇక్కడ నేర్చుకున్న విషయాలు విద్యార్థుల బోధనలో విధివిధానాలను తూచాతప్పకుండా పాటించాలని తెలిపారు.. రిసోర్స్ పర్సన్స్ అనూష, దినకర్, అజయ్
, స్రవంతి, సుధాకర్, రిషికాంత్ మరియు ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులు, సిఆర్పి సంతోష్ కుమార్, ఆపరేటర్ సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి బాలుడు అదృశ్యం



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని చర్చి బస్తీలో 14 సంవత్సరాల గోపాల్ జన అనే బాలుడు 19వ తేదీన అదృశ్యమయ్యాడు. షాప్ కు వెళ్తున్నానని చెప్పి వెళ్లిన కొడుకు ఇంటికి తిరిగి రాలేదు. దీంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతూ తెలిసిన వారి వద్ద బంధువుల వద్ద ఆచూకీ వెతికిన లాభం దొరకక పోవడంతో పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి సిఐ ఎం. రవీందర్ రెడ్డి మిస్సింగ్ కేసు దర్యాప్తు చేపడుతున్నామని తెలిపారు.బాలుడు గతంలో కూడా అదృశ్యమై లభించడం కోసమేరపు.

సూర్య
www.suryaa.com

బుధవారం
21 మే 2025

# జహీరాబాద్ నియోజకవర్గంలో సీఎం పర్యటన చరిత్రాత్మకం కావాలి

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....ఈనెల 23వ తారీఖున జహీరాబాద్ లో ముఖ్యమంత్రి పర్యటనపై కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ఈ నెల 23వ తారీకున సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ నియోజకవర్గం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన తెలంగాణ రాష్ట్రంలో చారిత్రాత్మకం కావాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటనతో సంగారెడ్డి జిల్లా అభివృద్ధిలో రూపురేఖలు మారుతాయన్నారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో సీఎం పర్యటన విజయవంతం



చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు సీఎం పర్యటన కోసం రూట్ మ్యాప్ ప్రణాళిక, సెక్యూరిటీ ,బందోబస్తు, బారికేడ్లు , ట్రాఫిక్ నియంత్రణ, త్రాగునీరు,హెలిప్యాడ్ , హెల్త్ క్యాంప్ లు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు.ముఖ్యమంత్రి పర్యటనలో బసవేశ్వర విగ్రహావిష్కరణ,



కేంద్రీయ విద్యాలయ నూతన భవనం ప్రారంభోత్సవం, మహిళా పెట్రోల్ బంకు, జిల్లా అభివృద్ధికి కావలసిన కొన్ని కార్యక్రమాలను శంకుస్థాపనలు చేసి, వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల పై ఏర్పాటు చేసిన స్టాల్ లను పరిశీలించి సభ లో పాల్గొంటారని తెలిపారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ శేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జిల్లాకు రావడం చాలా సంతోషమని జిల్లా అభివృద్ధిలో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభోత్సవం చేసుకుందామన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం జహీరాబాద్ నియోజకవర్గానికి ఎన్నో పరిశ్రమలను తీసుకువచ్చి ,ప్రజలందరికీ ఉపాధి కల్పించిందని గుర్తు చేశారు.నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాటు చేయాలని పక్కా ప్రణాళికతో సీఎం పర్యటన ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీలో మొక్కలను పరిశీలించిన ఎంపీడీవో సంగ్రామ్

నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల కేంద్రంలో మురికి కాల్వలను మంచినీటి సౌకర్యాలను నర్సరీ శానిటైజ్ భద్రత ను గ్రామంలో శుక్రవారం నర్సరీలోని మొక్కలను పరిశీలించిన ఎంపీడీవో సంగ్రామ్ వేసవికాలం ప్రతి కాలనీలో వాటర్ ఇబ్బందులు ఉండకుండా తెలుసుకోవడం జరిగింది తగు సూచనలు





సలహాలు గ్రామపంచాయతీ సెక్రటరి కి చెప్పడం జరిగింది గ్రామంలో ఎంపీడీవో సంగ్రామ్ మాట్లాడుతూ జూన్ 2 నుండి అన్ని గ్రామ పంచాయతీలలో హరితహారం పనులు మొక్కలు నాటడం ఉంటుంది దానికి కావలసిన ప్లాన్ తయారు చేసుకోవాలని గ్రామపంచాయతీ సెక్రటరీలకు తెలిపారు ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నల్ల పోచమ్మ జాతర

## ఉత్సవాలలో పాల్గొన్న మెదక్ మాజీ ఎమ్మెల్యే . పద్మ దేవేందర్ రెడ్డి

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : మెదక్ మండల పరిధిలోని మక్తభూపతిపూర్ గ్రామంలో మంగళవారం రోజు నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బండ్ల ఊరేగింపు కార్యక్రమంలో మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం నల్ల పోచమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామం మాజీ సర్పంచ్ గట్టయ్య గ్రామ పెద్దలు మాజీ ఎమ్మెల్యే గారికి వె-ఎమెంటోను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు సత్య గౌడ్,మాజీ సర్పంచ్ గట్టయ్య, నాయకులు కిష్టయ్య, గొల్ల. రాములు, అశోక్, ఇక్బాల్, వెంకటేశం, పెద్ద గంగయ్య, మండల సోషల్ మీడియా ఇన్చార్జ్



ఎంబీపూర్ మహేష్, మరియు మోహన్, లింగ రెడ్డి, కిష్టా గౌడ్ ఆర్కే శ్రీనివాస్, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి

# బాధితులకు భరోసా కల్పించాలి

## నెలవారి నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్ %డ% నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రేవ్ %డ% నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. పోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని తెలిపారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించాలని అన్నారు. ఈనెల 22వ తేదీన జరగనున్న అడ్వాన్స్ సప్లమెంటరీ ఎగ్జామ్స్ ను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు.ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని తెలియజేశారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని, దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. అధివిదంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. జిల్లా పోలీసు అధికారులకు సిసి కెమెరాల పని తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. రద్దీ గల ప్రదేశాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. దీని వలన నేరలను ఛేదించడంలో సిసి కెమెరాలు ఉపయోగపడుతాయని, గతం లో చాలా కేసులు సిసి కెమెరాల ద్వారా నేరస్తులను గుర్తించడం జరిగిందని అన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన, సత్వర సేవలు అందించాన్నారు. సైబర్ క్రైమ్, దయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్ మహేందర్ గారు మరియు తూప్రాన్ డిఎస్పీ శ్రీ వెంకట్ రెడ్డి గారు మరియు మెదక్ డిఎస్పీ శ్రీ. ప్రసన్న కుమార్ గారు మరియు సైబర్ క్రైమ్ డిఎస్పీ శ్రీ. సుభాష్ చంద్ర బోస్ గారు మరియు ఎఆర్ డిఎస్పీ శ్రీ. రంగా నాయక్ గారు మెదక్ టౌన్ సిఐ శ్రీ.నాగరాజు గారు మరియు అల్లాదుర్గ్ సిఐ శ్రీమతి. రేణుక గారు మరియు తూప్రాన్ సిఐ శ్రీ. రంగా కృష్ణ గారు మరియు ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీ. సందీప్ రెడ్డి గారు మరియు ఎసై లు పాల్గొన్నారు.